RNI-TELTEL/2017/72695

18 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :225


వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నన్ను విజేతగా నిలిపిన ఈ గడ్డ రుణం

# ఎన్నటికీ తీర్చుకోలేను



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సిద్ధిపేట ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ భావోద్వేగాలతో కూడిన ప్రసంగం చేశారు. సిద్ధిపేట గడ్డ తనకు అన్నీ ఇచ్చిందని తెలిపారు. తనకు సానబెట్టి, పెద్దవాడ్ని చేసి, చదువు చెప్పిందీ... రాజకీయంగా జన్మనిచ్చింది సిద్ధిపేట గడ్డేనని కేసీఆర్ స్పష్టం చేశారు. ఓ నాయకుడ్ని చేసి, తెలంగాణ సీఎం అయ్యేంత ఎత్తుకు తీసుకెళ్లిందని అన్నారు. దేశం ఆశ్చర్యపోయేలా తెలంగాణను ముందుకు తీసుకెళుతున్నామంటే సిద్ధిపేట గడ్డ అందించిన బలమేనని తెలిపారు. ప్రతి సందర్భంలో తనను విజేతగా నిలిపిన సిద్ధిపేట రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. బంగారం వంటి భూములున్నా నీళ్లు లేక ఒకప్పుడు పంటలు పండించుకోలేకపో యామని, సిద్ధిపేటలో నీళ్ల కరవు వస్తే ట్యాంకర్లతో నీళ్లు తెప్పించామని వెల్లడించారు. ఒక్క బోరు కూడా పడని స్థితిలో లోయర్ మానేరు నీళ్లతో జాతర చేసుకున్నామని, ఇవాళ తెలంగాణ అంతా అమలవున్న మిషన్ భగీరథకు నాటి సిద్ధిపేట మంచినీటి పథకమే స్ఫూర్తి అని వివరించారు. తెలంగాణ ఉద్యమం సాధించడానికి కూడా సిద్ధిపేట గడ్డమీదే పునాది పడిందని కేసీఆర్ పేర్కొన్నారు.

- సిద్ధిపేట ప్రజాశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్
- సిద్ధిపేట గడ్డ తనకు అన్నీ ఇచ్చిందని వెల్లడి
- తెలంగాణ ఉద్యమానికి ఇక్కడే పునాది పడిందని వ్యాఖ్యలు



## తెలంగాణలోని 30 లక్షల మంది నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుంది

- హుజూరాబాద్, మునుగోడులలో బీఆర్ఎస్, బీజేపీ పోటాపోటీగా వందల కోట్లు ఖర్చు చేశాయన్న రేవంత్
- నిరుద్యోగుల ఓట్లతో 90 సీట్లు వస్తాయని వ్యాఖ్య
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హుజూరాబాద్, మునుగోడు ఉపఎన్నికలను దేశ ప్రజలంతా చూశారని, అక్కడ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే, అధికార పార్టీకి పోటీ బీజేపీ అలాగే

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎన్నికలకు వెళ్దామన్న రేవంత్
- అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దామని సవాల్
- గన్ పార్క్ వద్దకు వచ్చిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు
- పోలీసులతో వాగ్వాదం, తోపులాట



వివరాలు 2లో..

## 3 రోజుల పాటు బస్సు యాత్ర.. తెలంగాణకు రాహుల్, ప్రియాంక



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎన్నికల ప్రచారానికి తెలంగాణ కాంగ్రెస్ సిద్ధమౌవుతుంది. తెలంగాణలో 3 రోజుల పాటు కాంగ్రెస్ నేతల బస్సు యాత్ర చేయనున్నారు. 3 రోజుల్లో 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బస్సు యాత్ర కొనసాగనుంది. ఈ బస్సు యాత్రలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొంటారు. ఈ బస్సు యాత్రలో వివిధ వర్గాలతో వారు ముచ్చటించ నున్నారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులతో ముచ్చటిస్తారు. ఇప్పటికే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల తెలంగాణ పర్యటన ఖారరైంది. 2023 అక్టోబర్ 18న వరంగల్ లోని రామప్పగుడిని వారు దర్శించుకోనున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కార్డుకు రామప్ప ఆలయంలో పూజలు చేయించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బస్సు యాత్రను రాహుల్, ప్రియాంక ప్రారంభించనున్నారు. అనంతరం రామానుజపురంలో జరగనున్న భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లను కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క పరిశీలించారు.

## రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయ అవార్డు అందుకున్న అల్లు అర్జున్

- ఢిల్లీలో 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం
- హాజరైన అల్లు అర్జున్
- బన్నీకి జ్ఞాపిక, ప్రశంసాపత్రం బహూకరించిన రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీలో 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదా నోత్సవం ఘనంగా జరి గింది. పుష్ప చిత్రానికి గా ను జాతీయ ఉత్తమ నటు డిగా ఎంపికైన అల్లు అర్జున్... రాష్ట్రపతి ద్రౌప ది ముర్ము చేతులమీదుగా జాతీయ

వివరాలు 2లో..

## నేను పదవుల రేసులో లేను... ముఖ్యమంత్రి పదవి నా వద్దకు వస్తుంది!

- ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి కావాలని బలంగా ఉందన్న జానారెడ్డి
- నాకు నేనుగా ఏ పదవినీ కోరుకోలేదన్న జానారెడ్డి
- హఠాత్తుగా ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చునని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తాను ముఖ్యమంత్రి అయ్యే అవకాశం అనుకోకుండా రావొచ్చునే మోనని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా గుర్రంపోడులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడు తూ... ప్రజల హృదయాల్లో తాను ముఖ్యమంత్రి కావాలని బలంగా ఉందన్నారు. ఇప్పటి వరకు నాకు నేనుగా ఏ పదవినీ

వివరాలు 2లో..

## యోగి ఆదిత్యనాథ్ దీపావళి కానుక...

# గ్యాస్ సిలిండర్ ఉచితం!

- ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉన్న వారందరికీ ఉచితం
- ఇటీవలే కేంద్రం రూ.300 మేర గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించిందన్న యోగి
- 2014కు ముందు గ్యాస్ కనెక్షన్ తీసుకోవడం కష్టంగా ఉండేదన్న యూపీ సీఎం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాష్ట్ర ప్రజలకు తీపి కబురు అందించారు. దీపావళి పండుగ సందర్భంగా గ్యాస్ సిలిండర్‌ను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉన్న వారందరికీ



వివరాలు 2లో..

# తెలంగాణలోని 30 లక్షల మంది నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుంది

- మొదటి పేజి తరువాయి

ఖర్చు చేసిందన్నారు. ఇక్కడ కేసీఆర్ ప్రొటెక్షన్ మనీ కింద తమకు ఇచ్చిన మొత్తాన్ని బీజేపీ ఉపయోగించిందన్నారు. ఓటుకు రూ.5వేల చొప్పున పంచారన్నారు. తమకు డబ్బులు రాలేదని అక్కడి ప్రజలు ధర్నా చేసేందుకు రోడ్డెక్కిన సందర్భాలు చూశామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పోటీ పడి ఓటుకు రూ.5వేల నుంచి రూ.10వేలు ఇచ్చి, రూ.10వేల కోట్ల వరకు ఖర్చు చేశాయన్నారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వైన్స్ దుకాణాల్లో ప్రతి నెల రూ.60 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవని, కానీ మునుగోడు ఉప ఎన్నిక సమయంలో 20 రోజుల్లోనే రూ.300 కోట్ల విక్రయాలు జరిగాయని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్ మందు పంచలేదు, పైసలూ ఇవ్వలేదన్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, మద్యం పోయకుండా ముందుకు సాగుదామని తాను కేసీఆర్‌కు సవాల్ చేశానని, ఆయనను అమరవీరుల స్థూపం వద్దకు రావాలని చెప్పానని అన్నారు. మంచి సంప్రదాయాన్ని అందిద్దామనే ఉద్దేశ్యంతో ఆయనను అమరవీరుల స్థూపం వద్దకు ఆహ్వానిస్తే ఆయన రాలేదన్నారు. తాను అమరవీరుల స్థూపం వద్దకు వెళ్తానంటే పోలీసులు తనను నిర్బంధించారన్నారు. ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందా? అన్నది నిరూపించాలన్నారు. కేసీఆర్ మాయ చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ నమ్ముకున్నది ప్రజలను కాదని... మద్యాన్ని, డబ్బును నమ్ముకున్నారన్నారు. ఈ రోజు తనను అరెస్ట్ చేసింది టాస్క్ ఫోర్స్ అని, దీని డీసీపీ రాధాకిషన్ రావు కేసీఆర్ రక్త సంబంధీకుడని ఆరోపించారు. రాధాకిషన్ రావు బాస్ ప్రభాకర్ రావు అని, ఆయన కూడా కేసీఆర్‌కు దగ్గరివాడన్నారు. తాము ఏ కార్యక్రమాలకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ రోజు కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని, కానీ యువత పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో నియామకాల ప్రస్తావన లేదన్నారు.

తాను 30 లక్షల మంది నిరుద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నానని, మీ ఓటు, మీ కన్నతల్లిదండ్రుల ఓటు కలుపుకుంటే దాదాపు 90 లక్షల ఓట్లు అవుతాయని, ఈ ఓట్లు పడితే చాలు 90 సీట్లు వస్తాయని పిలుపునిచ్చారు. ఇక ఎవరి ఓటు అవసరం లేదన్నారు. మీ ఓటు వేసి కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగం ఊడగొడితే చాలన్నారు. కాబట్టి నిరుద్యోగులే కథానాయకులై, మీరు కదనరంగంలోకి దిగి, మీరే ఇందిరమ్మ రాజ్యం తీసుకు రావాలన్నారు. ఆ తర్వాత ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీలు వైఫల్యం చెందినప్పుడు ఓయు, కేయు విద్యార్థులు రంగంలోకి దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ శక్తిని తక్కువగా అంచనా వేయవద్దన్నారు. అందుకే ఈ 45 రోజులు ప్రతి నిరుద్యోగి ముందుకు రావాలన్నారు.

# శక్తివంతమైన దేవతలు - వారి మహిమలు





త్రిమూర్తుల అంశతో జన్మించిన దుర్గామాత దశావతారాల్లో ఒక్కో రాక్షసుడిని అంతమొందించిందని పురాణాలు చెబుతున్నాయి. . ఒక్కో అవతార సమయంలో శక్తి కూడా ఒక్కొక్క పేరుతో అవతరించింది. ఈ అవతారాల గురించి తెలుసుకున్నా..దసరా నవరాత్రిళ్ల సమయంలో అర్చించినా భక్తులకు ఆ తల్లి సర్వశుభాలనూ చేకూరుస్తుందని వేదాల్లో ఉందని పండితులు అంటున్నారు. దేవీ భాగవతంలో ఆ జగజ్జనని దశావతారాల గురించి వివరంగా చెప్పబడింది. భక్తులు తమ ధర్మాలను పాటిస్తూ త్రిమూర్తుల అంశతో జన్మించిన దేవతా మూర్తి దశావతారాల విశేషాలను విన్నా, చదివినా విశేషసుఖాలు లభిస్తాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. పురాణాల ప్రకారం అమ్మవారి దశావతారాల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. . . .

**1. త్రిపుర సుందరి:**

హిందూ పురాణాల ప్రకారం త్రిపుర సుందరి అంటే ముల్లోకాలను పాలించే దేవత అని అర్థం. పార్వతీ దేవి, గాయత్రి మాత, మహా కాళి, మహాలక్ష్మీ, పరమేశ్వరి, మహా సరస్వతి, రాజ రాజేశ్వరి, కనక దుర్గ, లలితా దేవి ఇలా ఏ పేరుతో పిలిచినా.. ఎన్ని రూపాల్లో ఉన్నా పరాశక్తి ఒక్కటే. ఈ శక్తిని ఆరాధించేందుకు మునులు నిర్ణయించిన కాలం ఆశ్వయుజ మాసం. జగన్మాత ఉపాసనకు నిర్వహించే కార్యక్రమాలే శరన్నవరాత్రులుగా ప్రసిద్ధి చెందాయి. త్రిమూర్తిని (బ్రహ్మ, విష్ణు, శివుడు) సృష్టించి విశ్వ సృష్టిని ప్రారంభించింది. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ఎరుపు, కేసరి రంగు వస్త్రాలతో అలంకరిస్తారు. అమ్మవారికి దద్దోజనం, గారెలు నైవేద్యంగా సమర్పిస్తారు

**2. తారా దేవి**

తారాదేవిని త్రిమూర్తులకు జన్మనిచ్చిన ఆదిపరాశక్తిగా వర్ణిస్తారు. తారా దేవి రూపాలలో ప్రసన్నంగా, కరుణామయిగా, దయాస్వరూపిణిగా, ఉగ్రతార స్వరూపిణిగా ఉంటుంది. ప్రతి జీవి పడే సాధక బాధలు తారాదేవికి తెలుసు కాబట్టి దయా హృదయంతో తనను ఆశ్రయించిన వారికి ఆ బాధలు పోగొట్టడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. తారామాత పుట్టుక గురించి తంత్రంలో ఓ కథ ప్రచారంలో ఉంది. క్షీర సాగరాన్ని చిలుకుతున్నప్పుడు ఉద్భవించిన హాలాహలాన్ని లోక రక్షణకై లోకనాయకుడూన పరమేశ్వరుడు స్వీకరించాడు. అయితే దానికి ప్రభావం నుంచి పరమేశ్వరుణ్ణి తప్పించడానికి ఆ జగన్మాత తారాదేవి రూపంలో ప్రత్యక్షమై ఆయనకు చనుబాలనిచ్చి ఆ విష ప్రభావాన్ని తగ్గించింది. ఆ అమృతాన్ని తాగడం వల్లనే శివుడు ఆ భయంకర విష ప్రభావం నుంచి బయటపడ్డాడని పురాణ తంత్రాలలో ఈ గాథ ఉందని పండితులు చెబుతుంటారు.

**3. కాళికా దేవి**

పార్వతీదేవి ఉగ్ర రూపమే కాళికాదేవి. కాళికామాత సృష్టి చైతన్యానికి రూపం. కాల స్వరూపం.. కాలం ఎప్పుడూ గతిశీలమే. అంటే నిరంతరం చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుంది. దారుకుడు అనే రాక్షసుడిని వధించడానికి దుర్గాదేవి నుదుటి నుంచి క్రోధజ్వాలయై కాళిక జన్మించిందని .. రక్తబీజుడనే రాక్షసుడిని సంహరించడానికి భయంకర రూపంలో అవతరించిందని దేవీ పురాణం... మార్కండేయ పురాణాలు చెబుతున్నాయి.

**4. భువనేశ్వరి దేవి**

ఆ పరమేశ్వరి యొక్క నాలుగవ మహా విద్యయే భువనేశ్వరి దేవి. భువనేశ్వరి అంటే సమస్త భువనములకు అధిదేవత అని అర్థం. త్రిభువనములు అంటే భూః అంటే భూమి, భువః అంటే ఆకాశం, సువః స్వర్గము ఈ మూడింటిని యేలే తల్లి అని అర్థం. ఈమెకే శ్రీ రాజరాజేశ్వరీ దేవి అనే పేరు కూడా ఉంది.

ప్రాణతోషిణి గ్రంథంలో అమ్మవారి పుట్టుకకు సంబంధించి ఒక కథ చెప్పబడివుంది. ప్రళయంలో మునిగిన ఈ సృష్టిని తిరిగి మళ్ళీ పుట్టించడానికి బ్రహ్మ తిరిగి సృష్టి చేయనారంభించాడు. సృష్టి లో తాను కోరుకున్న ప్రతీ వస్తువునీ, ప్రతీ ప్రాణినీ బ్రహ్మ సృజించాడు. కానీ ప్రాణులలో క్రియా శక్తిని మాత్రం నింపలేకపోయాడు. అందుకోసం బ్రహ్మ ఆ జగన్మాత కోసం ఘోరతపస్సు చేసాడు. బ్రహ్మ తపస్సుకు మెచ్చిన జగన్మాత ఒక చేత పాశంతో, మరో చేత అంకుశంతో, వరదాభయ ముద్రలతో, అరుణవర్ణంలో, కమలాసనయై బ్రహ్మ ఎదుట ప్రత్యక్షమైంది. అపై బ్రహ్మచే స్తుతింపబడిన జగన్మాత ఆయన కోరిక మేరకు ఈ సృష్టి లోని అణువణువులో క్రియా శక్తిగా ప్రవేశించింది

**5. పీతాంబరి దేవి**

కాళికాదేవి దశ అవతారములలో బగళాముఖీ అవతారం ఒకటి. ఈ అవతారాన్నే ఉత్తర భారతదేశంలో పీతాంబరి దేవి అని పిలుస్తారు. బగళాముఖీ దేవి తన దుడ్డు కర్రతో భక్తుని దురభిప్రాయాలు, భ్రమలు (లేదా భక్తుని యొక్క శత్రువులను) నాశనం చేస్తుంది. బగళాముఖీ దేవి బంగారు సింహాసనంపై, చేతులో పసుపు కమలతో సముద్రం మధ్యలో ఉంటుంది.ఆమె అర్ధచంద్రాకార తల కలిగిఉంటుంది. కొన్ని చోట్ల రెండు చేతులు, మరి కొన్ని చోట్ల నాలుగు చేతులు కలవు అని ఉన్నాయి. బగళాముఖీ దేవి కోర్టు కేసుల నుండి, అప్పుల నుండి బయట పడవేసె దేవతని పూజారులు చెబుతుంటారు. అందుకే దాదాపు లాయర్ల ఆఫీసుల్లో పీతాంబరి దేవి ఫొటో ఉంటుంది.

బగాళా అనగా “బంధించు”, ముఖీ అనగ “ముఖం”. అందువలననే ముఖం పట్టుకోవటానికి లేదా నియంత్రణ అధికారం బగళాముఖీ దేవి ఉంది. బగళాముఖీ దేవి బంగారు ఛాయతో పసుపు రంగు దుస్తులను దరించి ఉంటుంది.బగళాముఖీ దేవిని పసుపు వస్త్రములు దరించి, పసుపు వస్త్రముపై కూర్చుని, పసుపు పువ్వులతో పూజించాలని పండితులు చెబుతున్నారు.

**6. భైరవి మాత**

దశమహావిద్యలలో 6వ మహావిద్యే ఈ భైరవి మాత. ఈ భైరవినే త్రిపుర భైరవి, బాల భైరవి, కాల భైరవి అని కూడా పిలుస్తారు. నీతి, నిజాయితీ, జ్ఞానం, వరాలను ప్రసాదించే దేవత. ఈ భైరవి మాతను శుభంకరి అని కూడా పిలుస్తారు. భైరవ సమేత భైరవి మాత ప్రపంచంలో జరిగే సృష్టికి, ప్రపంచ వినాశనానికి కారణ భూతురాలు అవుతుంది. ఈ ప్రపంచం మొత్తం కూడా భైరవి మాత అదుపు ఆజ్ఞలలో ఉంటుంది. ఈ త్రిపుర భైరవి తాంత్రిక సాధన చేసిన వారు ఐహిక కోరికలను అదుపులో ఉంచుకునేందుకు, సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలో పయనించేందుకు భైరవి మాత అనుగ్రహిస్తుంది.

తంత్రశాస్త్రంలో భైరవి మాతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. శీఘ్ర ఫలితాల కోసం, సంతానం కోసం, బాధల నుండి విముక్తి పొందటం కోసం, కుటుంబ సౌఖ్యం కోసం, మానసిక ప్రశాంతత కోసం దశమహావిద్యలలో ఒకరైన భైరవి మాత సాధన సాధకులు చేస్తారు. ఈ భైరవి మాత యొక్క తంత్ర సాధన వల్ల, హోమం వల్ల లెక్కలేనన్ని ప్రయోజనాలు ఉన్నాయి. ఆర్థిక స్థిరత్వం, ఆర్థిక అభివృద్ధి, దీర్ఘాయువు లాంటి ఇంకా ఎన్నో వరాలను ఆ భైరవి మాత మనకు అనుగ్రహిస్తుంది. సాధకుడు ఈ తంత్ర సాధన ద్వారా సిద్ధి పొందిన వెంటనే శీఘ్రంగా ఫలితాలు కనబడతాయి. భైరవి సాధనను నియమానుసారంగా, క్రమబద్ధంగా చేసిన సాధకుడికి అష్టసిద్ధులు కూడా లభిస్తాయి. దీనివల్ల ఆ సాధకునిలో ఆధ్యాత్మికత పెరగటమే కాకుండా మానవాతీత దుష్టశక్తులను, ప్రయోగాలను ఎదిరించే కిటుకులు, శక్తి సాధకుడు పొందుతాడు. అంతేకాకుండా భైరవి సాధన చేసిన సాధకుడికి అందరిని ఆకర్షిస్తూ మాట్లాడే శక్తి, వాక్చాతుర్యం కలుగుతాయి.

**7. సరస్వతి దేవి**

నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్రం ఆశ్వయుజ శుద్ధ సప్తమీ నాడు అమ్మవారు చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకారంతో దర్శనమిస్తుంది. చైతన్య స్వరూపిణిగా పురాణాలు సరస్వతీ దేవిని వర్ణిస్తున్నాయి. మహా సరస్వతి దేవి శుంభని శుంభులనే రాక్షసులను వధించింది. చింతామణి, జ్ఞాన, నీల, ఘట, కిణి, అంతరిక్ష మహా సరస్వతులుగా సప్త నామాలతో పూజలందుకునే ఈ వాగ్దేవి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని.

బుద్ధిని, విద్యను, జ్ఞానమును ప్రసాదించి తనను పూర్తి శరణాగతితో ఆరాధించే వారికి యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని వివేచనా శక్తిని, జ్ఞాపక శక్తిని, కల్పనా నైపుణ్యాన్ని, కవితా స్ఫూర్తిని, రచనా శక్తిని, ధారణా శక్తిని ప్రసాదించే కరుణామయి సరస్వతీ దేవి. మూల నక్షత్రం నుండి విజయదశమి వరకు విశేష పుణ్యదినాలుగా అమ్మవారిని ఆరాధిస్తారు. సరస్వతీ అమ్మవారు నెమలి వాహనం మీద, ధవళ వర్ణ వస్త్రాలను ధరించి, అక్షమాల ధరించి, అభయముద్రతో, వీణను రెండు చేతులతో ధరించి, చందన చర్చిత దేహంతో దర్శినమిస్తుంది.

**8. ధూమావతి దేవి**

ధూమావతి దేవి తన ప్రబావములను కేతువు రూపంలో మనకు చూపిస్తుంది . రాహువు వలన , కేతువు వలన డబ్బు పై గానీ , సుఖాలపై గానీ పేరు ప్రతిష్టిలపై గానీ ఎలాంటి మక్కువలేని నిజమైన వారు వస్తారు . రాహువు మాయను దాటిన తర్వాతే , జాతకుడు ఈ కేతు గ్రహానికి తలవంచాల్సి ఉంటుంది . ధూమావతి తంత్ర సాధన కొంత కష్టమైనది ... ధూమావతి సాధన చేసిన వారికి తప్పక మోక్షం లభిస్తుంది .. ఎందుకు అంటే కేతోః మోక్షకారకాః అంటాం .. జన్మకుండలిలో లగ్నంలో కేతువు ఉన్నా , కాలసర్పదోషం ఉన్నా , కేతుమహాదశ జరుగుతున్నా , విచిత్ర అంటురోగాలు అంటుకున్నా , చేతబడి లాంటి తంత్రాల బారిన పడినా , జీవిత సమయంలో ఎంతోకాలం జైలులో ఉన్నా , నేరచర్య వలన కోర్టు తీర్పు కొరకు వేచి ఉన్నా , మరణ శిక్ష పడి చాలా కాలం పాటు కుటుంబానికి దూరం అయిపోయినా , శూన్యంలో ప్రయాణిస్తున్నా ఇలాంటి జాతకులు అందరూ కూడా ఈ ధూమావతిని కవచం సాధన చేయాలి ... శూన్యంలో ప్రయాణం , రీసెర్చ్ అండ్ సినిమా డైరెక్టర్లు ఈ రంగాలు అన్నింటికీ ధూమావతి ఆధిపత్యం వహిస్తుంది ..

ఆమె సాధారణంగా హిందూమతంలో పాత, ఆకర్షణీయం కాని వితంతువుగా చిత్రీకరించబడింది, కాకులు మరియు చాతుర్మాస్య కాలం వంటి అశుభకరమైన అంశాలతో సంబంధం కలిగి ఉంటుంది. ఆమె ఆకర్షణీయం కాని ప్రదర్శన ఒక పాఠంగా ఉపయోగపడుతుంది, భక్తులను ఉపరితల అంశాలను దాటి చూసేలా మార్గనిర్దేశం చేస్తుంది మరియు బదులుగా, అంతర్గత సత్యాలను మరియు జీవితాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

**9. మహాదేవి**

సర్వేంద్రియాలు అదుపు చేయగల శక్తినిచ్చే మహాదేవి. నవరాత్రి ఉత్సవాల్లో మహాదేవిని పూజిస్తే సర్వేంద్రియాలను అదుపుచేసే శక్తి లభిస్తుందని పండితులు చెబుతున్నారు. హిందూ పురాణాలలోని వైరుధ్యాలను కలిగి ఉన్న మహాదేవిని చాముండేశ్వరిగా కొలుస్తారని స్కంద పురాణంలో చెప్పబడింది. కొంతమంది యువత చెడుదోవ పడుతుంటే మహాదేవి దీక్ష చేపట్టి .. శాస్త్రం ప్రకారం పూజిస్తే మంచి నడవిక వస్తుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

**10. లక్ష్మీదేవి**

తామర పువ్వు స్వచ్ఛతకు ప్రతీక.నిజానికి తామర పువ్వు బురద నుంచి పుడుతుంది.ఆ విధంగా బురద నుండి పుట్టినప్పటికీ తామర పువ్వుకు ఎలాంటి బురద అంటకుండా స్వచ్ఛంగా బయటకు వస్తుంది.అదేవిధంగా మన జీవితంలో కూడా ఇతరుల గురించి పట్టించుకోకుండా సొంతంగా, స్వచ్ఛమైన మనసుతో ఎదగాలని తామర పువ్వు మనకు సూచిస్తుంది. తామర పువ్వు కొలనులో లేదా సరస్సులో పుడుతుంది.సరస్సులో ఉన్నటువంటి ఈ తామర పువ్వుకు నిలకడ ఉండదు.నీటి ప్రవాహం వచ్చినప్పుడల్లా అటూ ఇటూ కదులుతూ ఊగుతూ ఉంటుంది.అలాంటి తామర పువ్వు పై కూర్చుని మనకు దర్శనమిస్తున్న లక్ష్మీదేవి కూడా తను ఒక చోట స్థిరంగా ఉండనని, తాను నిలకడ లేని దానినని చెప్పడం కోసమే లక్ష్మీదేవి తామర పువ్వు పై కొలువై ఉంటారు. ఆది పరాశక్తి దేవి యొక్క అంతిమ రూపంగా పరిగణించబడుతుంది.

## రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయ అవార్డు అందుకున్న అల్లు అర్జున్

- మొదటి పేజి తరువాయి

ఉత్తమ నటుడు పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డు కింద అల్లు అర్జున్ కు ఓ జ్ఞాపిక, ప్రశంసాపత్రం బహూకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్ చప్పట్లతో మార్మోగిపోయింది. అంతకుముందు, అల్లు అర్జున్ ను అవార్డుల కార్యక్రమం వద్ద జాతీయ మీడియా పలకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ అవార్డు అందుకోనుండడం ఎంతో ఆనందం కలిగిస్తోందని అన్నారు. పుష్ప ఓ కమర్షియల్ చిత్రం అని, అలాంటి చిత్రానికి జాతీయ అవార్డు అంటే నిజంగా డబుల్ అచీవ్ మెంట్ అని అల్లు అర్జున్ అభిప్రాయపడ్డారు. ఇదంతా ఆంగ్లంలో వివరించిన అల్లు అర్జున్ చివర్లో ఏమన్నారంటే... “ఈ ఒక్క మాట మాత్రం నా మాతృభాషలో చెబితేనే నాకు బాగుంటుంది” అంటూ “తగ్గేదే లే” అనే డైలాగ్ చెప్పారు.

## యోగి ఆదిత్యనాథ్ దీపావళి కానుక... గ్యాస్ సిలిండర్ ఉచితం!

- మొదటి పేజి తరువాయి

ఈ దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ ఇస్తామని ప్రకటించారు. మంగళవారం బులంద్ షహర్‌లో రూ.632 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లు పొందిన వారందరికి సిలిండర్ ధరను రూ.300 మేర తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిందని తెలిపారు. ఇదే సమయంలో యూపీలోని ఉజ్వల యోజన లబ్ధిదారులకు దీపావళి పర్వదినం కానుకగా ఒక గ్యాస్ సిలిండర్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకముందు గ్యాస్ కనెక్షన్ పొందడం చాలా కష్టంగా ఉండేదని, ఇప్పుడు సులభమైందన్నారు.

## నేను పదవుల రేసులో లేను... ముఖ్యమంత్రి పదవి నా వద్దకు వస్తుంది!

- మొదటి పేజి తరువాయి

కోరుకోలేదని, సీఎం అయ్యే అవకాశం హఠాత్తుగా రావొచ్చునేమో అన్నారు.

తనకు ఏ పదవి వచ్చినా కాదనేది లేదన్నారు. ఏ ముఖ్యమంత్రీ నిర్వర్తించనన్ని శాఖలను తాను చేబట్టానన్నారు. తాను ఇరవై ఒక్క ఏళ్లకే రాజకీయాల్లోకి వచ్చానని, 36 ఏళ్లకు మంత్రిని అయ్యానని చెప్పారు. తనకు 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఏ పదవులైనా వాటంతట అవే వస్తాయని వ్యాఖ్యానించారు. తాను ఎప్పుడూ పదవుల రేసులో లేనని, ముఖ్యమంత్రి పదవే తనను అందుకుంటుందన్నారు. సీఎం పదవే వచ్చే అవకాశం ఉంటే తన కొడుకు రాజీనామా చేస్తే తాను తిరిగి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నారు.

**బీఆర్ఎస్‌పై ఆగ్రహం**

బీఆర్ఎస్ విచ్చలవిడిగా డబ్బులను పంపిణీ చేస్తోందన్నారు. కేసీఆర్ మాటల గారడీతో రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. తమ పార్టీని విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు.

## రేవంత్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎన్నికలకు వెళ్దామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇటీవల సవాల్ విసిరారు. ఇందుకోసం అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేద్దామని చెప్పారు. ఈ క్రమంలో ఆయన మంగళవారం మధ్యాహ్నం గన్ పార్క్ వద్దకు వచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ తన సవాల్‌ను స్వీకరించి ప్రమాణం చేసేందుకు గన్ పార్క్ వద్దకు రావాలన్నారు. అయితే ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అనంతరం పోలీసులు రేవంత్ రెడ్డిని, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.౦౦

## ‘కాంగ్రెస్ గెలిచాక సోనియా ఎదుట మొదటి ఉద్యోగం నీకే’ అంటూ యువతికి రేవంత్ రెడ్డి ‘గ్యారెంటీ’ హామీ

**రేవంత్ రెడ్డిని కలిసిన నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు రజిని**

**డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం రోజునే ఉద్యోగం ఇస్తామని హామీ**

**స్వయంగా గ్యారెంటీ కార్డు రాసిచ్చిన రేవంత్ రెడ్డి**



తాము అధికారంలోకి వస్తే తొలి ఉద్యోగం నీకేనంటూ ఓ దివ్యాంగురాలికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు రజిని అనే అమ్మాయి... రేవంత్ రెడ్డిని కలిసింది. తాను పీజీ పూర్తి చేశానని, కానీ ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగంలేక ఇబ్బందిగా ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లింది. ఆమె ఆవేదనను విన్న రేవంత్ రెడ్డి... ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు వస్తారని, ఆ రోజున వారి ముందే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఉద్యోగం నీకే ఇస్తుందని హామీ ఇచ్చారు. ఇందుకు తాను గ్యారెంటీ అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును రజిని పేరుతో రేవంత్ స్వయంగా రాసిచ్చారు.

**ప్రవళిక ఆత్మహత్యపై రేవంత్ రెడ్డి**

కాగా, మధ్యాహ్నం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక అంశంపై స్పందించారు. ప్రవళిక ఆత్మహత్యపై పోలీసు అధికారి తీవ్రమైన ఆరోపణలు చేశారని, ఆమె కుటుంబం పరువుకు నష్టం కలిగేలా మాట్లాడారని మండిపడ్డారు. ప్రవళికకు సంబంధించిన హాల్ టిక్కెట్, సహా అన్ని వివరాలు ఉన్నాయన్నారు. కానీ పోలీసు అధికారి మాత్రం ప్రేమ విఫలమై చనిపోయినట్లుగా చెప్పడం విడ్డూరమన్నారు. ప్రవళిక విషయంలో ప్రెస్ మీట్ పెట్టిన డీసీపీపై కేసు పెడతామన్నారు. అమ్మాయి ఫోన్ సీజ్ చేస్తే సమాచారం ఎలా బయటకు వచ్చిందో చెప్పాలన్నారు. ఫోన్ ఓపెన్ చేయాలంటే కోర్టు అనుమతి ఉండాలన్నారు. ఫోరెన్సిక్ నివేదిక రాకముందే డీసీపీ ప్రెస్ మీట్ ఎలా పెడతారు? అని ప్రశ్నించారు. డీసీపీపై ఎన్నికల కమిషన్‌కూ ఫిర్యాదు చేస్తామన్నారు.

# బీఎస్పీ లో చేరిన న్యాయవాది సుంకర నరేష్,...



**కుషాయిగూడ,అక్టోబర్17(శుభ తెలంగాణ)**కుషాయిగూడ చెందిన ప్రముఖ న్యాయవాది, వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకర నరేష్ మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్ పి) లో చేరారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బిఎస్ పి మేనిఫెస్టో ఆవిష్కరణ సభ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఆయనతోపాటు ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు మహిళలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుంకర నరేష్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపన కోసం పార్టీలో చేరినట్లు తెలిపారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బిఎస్ పి ఎంతో కృషి చేస్తుందన్నారు. సమాజంలోనే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బీఎస్ పి మేనిఫెస్టో లో ఎన్నో అంశాలను పొందుపరచడం జరిగిందన్నారు.బి ఎస్ పి అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా బిఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మట్లాడుతూ సుంకర నరేష్ లాంటి యువ న్యాయవాది, సామాజిక కార్యకర్తలు పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనిత రెడ్డి, మేడ్చల్ జిల్లా ఇంచార్జీ గౌడ సుదర్శన్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకల అంబేద్కర్,జిల్లా కోశాధికారి కసుకుర్తి శ్రీహరి,జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిరి జ్ఞానేశ్వర్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీలు ఎడ్ల పరమేశ్వర్, విజయరాజ్, మల్లెపోగు కుమార్, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు గంధమల్ల శ్రీనివాస్, నాయకులు గోపిశెట్టి స్వామి జుప్పాలి శ్రీకాంత్, రాజు, ఆకుల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎన్నికల హామిగానే మిగిలింది-శంతన్ రామరాజు



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)** తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కుపరిశ్రమ కేవలం ఎన్నికల హామిగానే మిగిలిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. 2018లో బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపణకై అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలను పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టారు. ఈక్రమంలో మంగళవారం నేతలు మహబూబాబాద్ కోర్టుకు హాజరయ్యారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ పునర్విభజన చట్టంలో భాగంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాని అన్నారు. బయ్యారం, గూడూరు, గార్ల తదితర మండలాల్లో వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న సహజ వనరులను రాష్ట్ర అభివృద్ధికి అందించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కొరవడిందని దుయ్యబట్టారు. మానుకోట ఉక్కు మానుకోట హక్కు అంటూ అఖిలపక్షం నేతృత్వంలో చేసిన పోరాటానికి ఫలితంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని వాపోయారు. అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండూ ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉక్కు పరిశ్రమ స్థాపన విషయంలో దొంగాట ఆడి ప్రజల్ని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమ స్థాపించినట్లైతే ఆర్థికంగా వెనుకబడిన మానుకోట ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇనుప ఖనిజాన్ని ఆంధ్రోళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసిన ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంలో అధికారికంగా ఇనుప ఖనిజాన్ని సీమాంధ్రకు తరలించి పరిశ్రమ స్థాపన ఊసెత్తక పోవడం విచారకరమన్నారు. ఇటీవలే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్న ప్రభుత్వం ఉక్కుపరిశ్రమ స్థాపన హామీని గాలికొదిలిందని ఎద్దేవాచేశారు. రాబోయే రోజుల్లో ఉక్కుపరిశ్రమ స్థాపనే ధ్యేయంగా ఈప్రాంత ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
ఇంకా ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున్, తెలంగాణ ఉద్యమ నాయకులు గుంజె హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ కళ్యాణ మహోత్సవం..

- కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం..
- పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి..
- ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు..

**అబ్దుల్లాపూర్మెట్, అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)** నియోజకవర్గంలోని గౌరెల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ వైస్ చైర్మన్ తుడుము చిరంజీవి చైర్మన్ భగవాన్ రాజ్ ఆహ్వానం మేరకు కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకొని నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని, ఎటువంటి రోగాల భారిన పడకుండా ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, గ్యార స్వామి,బస్వరాజ్,రాజు, నల్లోల విట్టల్, బల్ రాజ్, గ్యార మహేష్, సుర్వి శంకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సౌండ్ శ్రీను, అబ్దుల్లాపూర్ మెట్ మండలం సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు శ్యామ్ ముదిరాజ్, సురకంటి రాజశేఖర్ రెడ్డి, వార్డు మెంబర్ కాంటేకర్ రాహుల్, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ సేవాదళ్ చైర్మన్ రాంబాబు, ఉసిగారి మధు, మనీష్ గౌడ్, శ్రీనాథ్ మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఆర్టీసీ ప్రయాణికులకు ప్రత్యేక బహుమతులు

- వరంగల్-1 డిపో మేనేజర్ వి.వెంకటేశం...
- వరంగల్-1 బస్సు డిపో నుంచి ప్రత్యేక బస్సులను హైదరాబాద్ హనుమకొండ రూట్ లలో అదనంగా నడుపుతున్న ఆర్టీసీ...



**వరంగల్,అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ దసరా సందర్భంగా ప్రయాణికుల రద్దీ అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడుపుతుందని వరంగల్-1 డిపో మేనేజర్ వి.వెంకటేశం తెలిపారు. పండగ సందర్భంగా వరంగల్-1 బస్సు డిపో నుంచి ప్రత్యేక బస్సులను హైదరాబాద్ హనుమకొండ రూట్ లలో అదనంగా నడుపుతున్నట్టు తెలిపారు.అదేవిధంగా పండుగను పురస్కరించుకొని ప్రయాణికులకు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 23 వరకు మరియు 28 నుంచి 30 తేదీ వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన వారు తమ టికెట్ల వెనుక వారి పేరు, మొబైల్ నెంబర్ రాసి బస్టాండ్లో ఉన్న లక్కీ డిప్ బాక్స్ లో వేయాలని తెలిపారు. 31వ తేదీన వరంగల్ రీజియన్ హెడ్ క్వార్టర్స్ లో డ్రా తీసి ఐదు మంది మహిళలు, ఐదు మంది పురుషులకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారని ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్-1 డిపో మేనేజర్ వి. వెంకటేశం కోరారు

## బీసీ ముఖ్యమంత్రి సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కే సాధ్యం....

**బీసిని సీఎం చేయడమే సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ప్రథమ లక్ష్యం**

**సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ 44 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా ప్రకటన..**

**బీఆర్ఎస్,బీజేపి,కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం...సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్...**

**తెలంగాణ సొమ్మును కేసీఆర్ కుటుంబమే దోచుకుంది..**

**తెలంగాణలో దొరల పరిపాలనను బొంద పెడుతాము...**

**సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్...**

**బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)** సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ అధికారంలోకి రాగానే బీసీ నీ ముఖ్యమంత్రి చేస్తామన్నారు.తెలంగాణ సొమ్మును సీఎం కేసీఆర్ కుటుంబమే దోచుకుందన్నారు.బీసీనీ సీఎం చేయడమే సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ప్రథమ లక్ష్యమాన్ని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.మంగళవారం హైదారాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ 44 మంది తో కూడిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్ ను ప్రకటించారు.ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు,సామాజిక తెలంగాణ వస్తదాన్ని బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలు పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నరన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల చేతిలో బందీ అయ్యిందన్నారు.తెలంగాణ స్వరాష్ట్రము వస్తె అన్ని వర్గాలకు మేలు జరుగుతాదేమో అని అనుకుంటే కేవలం కల్వకుంట్ల కుటుంబానికే మేలు జరిగింది. తెలంగాణ దొరల చేతుల్లోకి వెళ్లిపోయింది.కల్వకుంట్ల కుటుంబం తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి సబ్బండ వర్గాల ప్రజల నుంచి పన్నుల రూపంలో ఇచ్చిన సొమ్మును కేసీఆర్ కుటుంబం పోగు చేసుకుంది.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ సుమారు 5 లక్షల కోట్లు అప్పులు చేశాడు. కేసీఆర్ నియంత పాలనను, అగ్రవర్ణ దోపిడీదారుల రాజకీయ నాయకులను రాజకీయంగా అణచివేయడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ వర్గాల నాయకత్వంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఏర్పడింది.సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్,సమాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో బీ ఆర్ఎస్,బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ అయ్యిందన్నారు.జనాభా దామాషా ప్రకారం ఎవ్వరి జనాభా ఎంతో వారికి అంత వాట అనే నినాదం తో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ పనిచేస్తుందన్నారు.జనాభా దామాషా ప్రకారం విద్య,ఉద్యోగ,రాజకీయ,ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్లు దాసురాం నాయక్,అంసోల్ లక్ష్మన్, రమానాల లక్ష్మయ్య,కో కన్వీనర్ వలిగే ప్రభాకర్ ,కోశాధికారి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్,అధికార ప్రతినిధి డాక్టర్ నరేందర్ పవార్,అంజి యాదవ్, ప్రజా పార్టీ ,ఆర్ పీ ఐ




,బీ ఎమ్ పీ, నాయకులు,బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ 2023 అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్**

1.మేడ్చల్ – ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్
2.అచ్చంపేట – కొండపల్లి రాములు
3.ఆలేరు – పెంట రమేష్
4.కొల్లాపూర్ – బింగి సాయన్న యాదవ్
5.సికింద్రాబాద్ – మిద్దె భాగ్యలక్ష్మి
6.శేరిలింగంపల్లి – బండి దనశ్రీ
7.నర్సంపేట్ – జన్ను సాంబయ్య
8.స్టేషన్ ఘనపూర్ – గాదె రాములు
9.చెన్నూర్ – మాయి వేణు గోపాల్
10.దుబ్బాక – వడ్ల మాధవ చారి
11.చేవెళ్ల – భూపాల్ కామేటి
12.డోర్నకల్ – రాకేష్ నాయక్
13.కూకట్ పల్లి – తోకల మహేష్ యాదవ్
14.సంగారెడ్డి – కొనపూర్ బక్కప్ప
15.గజ్వేల్ – నీరడి ప్రసాద్
16. పాలకుర్తి – డా. నరేందర్ పవార్
17. నారాయణ్ ఖేడ్ – ప్రకాష్ రాథోడ్
18. అందోల్ – గుమ్మడి లక్ష్మినర్సింహా
19. కరీంనగర్ – దుర్గమోహన్
20. తాండూర్ –నేనావత్ హరి నాయక్
21. వైరా – భద్రు నాయక్
22. మెదక్ –ముడావత్ గోపాల్ నాయక్
23. మధిర – నరేంద్ర
24. పాలేరు – మట్టి ప్రసాద్
25. కామారెడ్డి – ప్రసన్న
26. పరిగి – ఘట్యా నాయక్
27. కొడంగల్ – రాథోడ్ సూర్య నాయక్
28. భద్రాచలం – పాయం సత్యనారాయణ
29.మహబూబాబాద్ – వట్టం ఉపేందర్
30. కొత్తగూడెం – కొమురం బుచ్చయ్య
31.మిర్యాలగూడ – వజ్రగిరి అంజయ్య
32.ఇల్లందు – రమణాల లక్ష్మయ్య
33.సూర్యాపేట – పల్లెటి రమేష్
34.నాంపల్లి – నజీర్ అహ్మద్ అన్సారీ
35.ఖమ్మం – షేక్ అబ్దుల్ రెహ్మాన్
36. జడ్చర్ల – ఉమ్మడి ఆనంద్
37. సిరిసిల్ల – శ్రీరాములు వెంకటేష్
38.నాగర్ కర్నూల్ – గడ్డం విజయ్
39.రాజేంద్ర నగర్ – కీరిత్ కుమారి గుర్రంపల్లి
40.కోరుట్ల – ఎమ్.సుమలత
41. హుజూరు నగర్ – కేతావత్ కిషన్ నాయక్
42.ఆదిలాబాద్ – సూర్యవంశీ విద్యా సాగర్
43.షాద్ నగర్ – దర్శన్ గౌడ్
44.ఆర్మూర్ – టి.శేఖర్ గౌడ్

## పోలీసుల తనిఖీలో పట్టుబడిన 2,38,500 నగదు



**వలిగొండ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వలిగొండ పోలీసులు ప్రతి రోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం రోజున వలిగొండ– తొర్రూరు రోడ్డులో ఎస్సై పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ వాహన తనిఖీలలో భాగంగా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామానికి చెందిన పాక కిష్టయ్య వద్దనుండి 2,38,500 రూపాయలను స్వాధీన పరుచుకుని ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ఆ వ్యక్తి ఆ డబ్బులకు సంబంధించిన ఆధారాలను సమర్పించలేకపోవడంతో అట్టి డబ్బులు భువనగిరి డి టి ఓ ఆఫీస్ కు సమర్పించడం జరిగింది. ఎవరైనా 50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్లినట్లయితే వాటికి సంబంధించిన పత్రాలను చూపించి తీసుకెళ్లవలసిందిగా ఎస్సై పెండ్యాల ప్రభాకర్ ప్రజలకు సూచనలు ఇచ్చారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి ఆలంకరణలో చండిక అమ్మవారు



**పాలకుర్తి: అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)** శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మంగళవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు చండిక అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.
అమ్మవారికి చండీ హోమం నిర్వహించారు. భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
18 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# ఝాన్సీ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన హక్య తండవాసులు

**కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు.. త్వరలో కారు ఖతం...**

**కొడకండ్ల అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కోడకండ్ల మండలం హక్యతండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో సుమారు 150 కుటుంబాలు
గ్రామ పార్టీ అధ్యక్షులు బుఖ్యాచంద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర్మారపు బిక్షపతి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ,మండల మహిళా అధ్యక్షురాలు అందే శ్రీ వర్ణ ,పిసిసి నాయకులు నిరంజన్ రెడ్డి , వెంగళరావు గారు, పిఎ సిఎస్ మాజీ చైర్మన్ కుందూరు మురలిధర్ రెడ్డి ,
జిల్లా కార్యదర్శి నూనేమంతుల సోమనరసయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ అబ్దుల్లా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ,తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు హరిగోపాల్ గౌడ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కలీం, మండల ఉపాధ్యక్షుడు మహేందర్,



రావుల సురేందర్ రెడ్డి , కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, వీరారెడ్డి, కిషన్ రెడ్డి,మసరం రవీందర్ , కీసర సునీల్ రెడ్డి,వెలికట్ట పెద్ద వెంకన్న, బొమ్మరిన శివకుమార్, భూక్య మహేష్, సోమరపు ఐలయ్య, మసరముం మనోహర్, ఆకారంసోమేశ్వర్ ,ఐతే రాజు,వీర్య నాయక్ ,సక్రు నాయక్ రఘు ,మార్గం రవీందర్ ,శివ రాములు, ఈదయ్య ,బిక్షపతి, పరమేష్, బి ప్రభాకర్, ఎలికట్ట రమేష్,ఎం యాకంభ్రం,బొల్లా రమేష్, నర్సింగరావు, ఎలికట్టే సతీష్, స్వామి,కె అశోక్, యాకన్నా,తదితరులు పాల్గొన్నారు,

## బీఎస్పీ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం



**వలిగొండ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**వలిగొండ మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశని నిర్వహించడం జరిగింది జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లా మీద నీలి జెండా ఎగరావేస్తాము అని ఎన్నికల్లో బహుజనుల సత్తా చూపిస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా భువనగిరి జిల్లా ఇంచార్జి బండారు రావివర్ధన్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ అనంపట్ల బాలస్వామి జిల్లా సీనియర్ నాయకులు కనుకుంట్ల పాండు భువనగిరి అసెంబ్లీ మహిళా కన్వీనర్ పల్లెర్ల లలిత అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ సోషల్ మీడియా చుక్క సుమన్ పాల్గొన్నారు బీఎస్పీ పార్టీ మండల సీనియర్ నాయకులు బూడిద రాజకుమార్ మండల కార్యదర్శి ఏడవల్లి చందు మండల మహిళ అధ్యక్షురాలు బద్ధ గంగ రైతు విభాగం అధ్యక్షులు బద్ద సత్యనారాయణ అరూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పిడి నవీన్ వెల్వర్తి సెక్టర్ అధ్యక్షులు బద్దుల ప్రశాంత్, పల్లెర్ల స్వామి తదితరులు పాలుగోన్నారు ఈ సమావేశం తదనంతరం రెడ్ల రేపాక గ్రామనికి చెందిన వెంకటేష్ గుప్తా గారిని పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది

## దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమంఅధిక సంఖ్యలో హాజరైన భక్తులు






**వలిగొండ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో శాంతినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ అవతారానికి ప్రతిరూపం ఏమనగా అమ్మలగన్న అమ్మ దుర్గాదేవి అన్నపూర్ణగా అవతారం ఎత్తి తనను కోలిసిన వారికి కోరింది ఇచ్చే దేవతగా అదేవిధంగా అన్నపూర్ణ దేవి అవతారం సందర్భంగా శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. అమ్మవారిని కొలిసిన ప్రజలకు అష్టైశ్వర్యాలతో తులతూగుతారని పూజారి ప్రసాద్ శర్మ అన్నారు

## రాబోయే సాధారణ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులను నిర్వర్తించాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి

- జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ సూచించారు

**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**
మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రేనర్లకు, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈవీఎంలు, వివిప్లాట్లు, కంట్రోల్ యూనిట్ లపై అందరూ అవగాహన కలిగే ఉండాలని సూచించారు. ఎలాంటి తప్పులు జరగకుండా ఎన్నికల విధులను నిర్వర్తించాలని, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని అన్ని నియోజక వర్గాల అధికారులు పూర్తి బాధ్యతతో ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా చేపట్టాలని, ఎన్నికల సిబ్బందికి



రిటర్నింగ్ అధికారుల ద్వారా పోలింగ్ మెటీరియల్ ను అందించాలన్నారు. రీ%--%పోలింగ్ కు ఆస్కారం లేకుండా పూర్తి అవగాహనతో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా చే జారీ చేయనైనది

## 101 వ రోజు గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర



**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, పురోగతి బిజెపి పార్టీ గెలుపుతోనే సాధ్యమవుతుంది
ఏళ్ల తరబడి ప్రజా క్షేత్రంలో ఉన్నాం ఈసారి ప్రజ మద్దతు మాకే ఉంటుంది- బిజెపి పార్టీయే గెలుస్తుంది ఞరాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్రలో భాగంగా చందానగర్ అన్నపూర్ణ ఏం క్లా ,శ్రీరాంనగర్ కాలనీలో గడపగడపకు తిరుగుతూ నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రేపు జరగబోయే సాధారణ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగరవేసి, టిఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని, పేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఈసారి భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి కంకణ అబ్దులై ఉన్నారని
తెలియజేస్తూ, ప్రజా ఆశీర్వాదం కోరుతూ గడపగడప తిరుగుతూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని వేడుకున్నారు.
ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేట్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ,సింధూ రెడ్డి, రామిరెడ్డి, అర్జున్, విజయ్, ప్రభాకర్, గౌస్ బాయ్, చందర్ యాదవ్, పృథ్వీ గౌడ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ మహిళా కండక్టర్ ఆత్మహత్య..

**బండ్లగూడ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన..**
**సంఘీభావం తెలిపిన**
**ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ మల్ రెడ్డి రాంరెడ్డి..**



**ఎల్బీనగర్, అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**అధికారుల ఒత్తిడికి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ మహిళా కండక్టర్ గంజి శ్రీవిద్య(48) కుటుంబ సభ్యులను మల్ రెడ్డి రామ్ రెడ్డి పరామర్శించారు. శ్రీవిద్య కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలంటూ బండ్లగూడ డిపో ముందు మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సంకేపల్లి సుధీర్ రెడ్డి, దర్పల్లి రాజ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధికారుల వేదింపులతోనే శ్రీవిద్య ఆత్మహత్య చేసుకుందని, వారిని సస్పెండ్ చేయాలని ఆందోళనకు దిగిన మహిళా కండక్టర్లు డిమాండ్ చేశారు. మన్సురాబాద్ లోని డీపీ నగర్ కు చెందిన శ్రీవిద్య బండ్లగూడ డిపోలో 12 సంవత్సరాల నుంచి ఆర్టీసీ కండక్టర్గా పని చేస్తోంది. 12 సెప్టెంబర్ 2023న ఆమె సస్పెన్షన్ గురైంది. దీంతో తీవ్ర మనోవేదన గురైనట్టు శ్రీవిద్య కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే బీపీ మాత్రలు ఎక్కువ మోతాదులో తీసుకుని శ్రీవిద్య ఆత్మహత్య కు పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీ విద్య మృతి చెందింది. ఈ సదర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... కండక్టర్ శ్రీవిద్య ఆత్మహత్యకు అధికారుల ఒత్తిడి కారణమని స్పష్టంగా తెలుస్తుంది. శ్రీవిద్య కుటుంబ సభ్యులకు తక్షణమే తగిన ఆర్థిక సహాయం అందించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగం కల్పించాలని, ఒత్తిడికి గురిచేసిన అధికారులను తక్షణమే విధుల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు తమ క్రింది స్థాయి ఉద్యోగులపై నిష్పక్షపాతంగా ఉంటూ తమ విధులు నిర్వహించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను టార్గెట్లు, కలెక్షన్ల పేరుతో ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పండుగ సమయాలలో ఓవర్ డ్యూటీలు వేయడం తగదన్నారు. మహిళా కండక్టర్లకు నైట్ డ్యూటీలు వేయడం హేయమైన చర్య అన్నారు. ప్రత్యేక కమిటీ వేసి ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికులు ముఖ్యపాత్ర వహించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ నయవంచక పాలనలో ఆర్టీసీ కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మంజుల రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, రమేష్ నాయక్, జైపాల్ రెడ్డి, దీప్ల నాయక్, నారాయణ, యాదయ్య, తోకటి కిరణ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## కార్యకర్తలు సైనికులగా పని చేయాలి

- బూత్ ఇంచార్జ్ ,100 ఓట్ల ఇంచార్జ సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్



**అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో నూతనకల్ మరియు మద్దిరాల,తుంగతుర్తి మండల బూత్ కమిటి ఇంచార్జిల ముఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాదరి మాట్లాడుతూ తెలంగాణలో మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి గా కెసిఆర్ నీ గెలిపించాలని, అదేవిధంగా తుంగతుర్తి లో బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతు బందు కల్యాణ లక్ష్మి రైతు బీమా షాది ముబారక్ బిసి బంద్ దళిత బంధు గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం కెసిఆర్ కిట్టు రైతు బీమా రైతుకు ధీమా రాబోయే రోజుల్లో మహిళలకు నాలుగు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుంది అని వృదుల కు వికలాంగులకు పెరిగిన పేక్షన్ రైతులకు సంవత్సరానికి 16,000 ఎకరాకు,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రెండు లక్షల రూపాయలకు పెంచుతుందని అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చెప్పినవే కాకుండా చెప్పకుండా చాలా చేశాయని కెసిఆర్ పథకాలే రాష్ట్రంలో యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు.ఈ కార్యక్రమంలో గుజ్జు యుగేందర్ రావు, ఎస్ ఎ రజాక్, గుడిపాటి సైదులు,తాటికొండ సీతయ్యమరియు తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ రవిచంద్ర చేతుల మీదగా సోషల్ మీడియా ఐడి కార్డును అందుకున్న, కొత్త అఖిల్.



**డోర్నకల్ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)** ఎల్లంపేటలో గ్రామంలో ఏర్పాటు చేసిన డోర్నకల్ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సన్నహక సమావేశంలో..,సోషల్ మీడియా వారియర్స్ కి దిశ నిర్దేశం చేసి, ఐడి కార్డ్ పంపిణీ చేసిన డోర్నకల్ యువనేత డిఎస్ రవిచంద్ర చేతుల మీదగా సోషల్ మీడియా ఐడి కార్డు అందుకున్న డోర్నకల్ మండలం బూర్గుంపాడు గ్రామానికి చెందిన కొత్త అఖిల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపైన బాధ్యతగా సోషల్ మీడియా ఐడి కార్డు ఇచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం పనిచేస్తానని అన్నారు. గ్రామంలోని జరిగే సమస్యలను ఎప్పటికప్పుడు సమాచారం పంపిస్తామని అన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ ఊరురా ఝాన్సమ్మ

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ప్రచారం జోరు షురూ..



**అక్టోబర్ 17,(శుభ తెలంగాణ)**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలోని చిన్నవంగర,చిట్యాల, బొమ్మకల్లు గ్రామాలలో కాంగ్రెస్ ప్రచారం ఊపందుకుంది.ప్రచార బరిలో దిగిన నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డికి మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు సహా అధికారంలోకి వస్తే చేయబోయే పనులను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తున్నారు.పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గంలో విజయదంఖా మోగించి అధికారంలోకి రావడం ఖాయమని ఝాన్సీ రెడ్డి తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు బూత్ స్థాయి నుండి కష్టపడాలని అన్నారు. తాను గెలిచిన తర్వాత తనకు వచ్చే జీతాన్ని నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కి ఖర్చు పెడతానని అన్నారు. టికెట్ తనకే వస్తుంది అని బిఆర్ ఎస్ నాయకుల గారడీ మాటలు నమ్మవద్దని తెలిపారు. అధికార పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురి చేసిన భయపడవద్దని మీకు అండగా నేను ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్,పీసీసీ మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ ముత్యాల పూర్ణ చందర్, మండలం ఉపాధ్యక్షులు రంగు మురళి, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు,హనుమండ్ల నరేందర్ రెడ్డి,మెట్టు నాగేష్ సౌజన్య, పన్నీరు వేణు,బీసు హరికృష్ణ,అనపురం వినోద్, పబ్బతి సంతోష్ సీతారామ్ నాయక్, అనపురం శ్రీనివాస్, శ్యామ్,ఉపేందర్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి కార్యకర్తలు ముఖ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# శాసనస ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు ప్రముఖపాత్ర పోషించాలి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్**




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** )తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో జిల్లా సెక్టోరియల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, వారు బాధ్యతాయుతంగా ఉండి ప్రముఖ పాత్ర పోషించాల్సి ఉంటుందని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారులు, ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన సెక్టోరియల్ అధికారులతో పాటు ప్రతి నియోజకవర్గానికి సంబంధించి పది మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి వారికి ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సంబంధించిన ఎన్నికల విధులపై శిక్షణనివ్వడం జరిగిందని... గతంలో సైతం ప్రతి నియోజకవర్గానికి ఆరుగురు చొప్పున అధికారులకు శిక్షణనిచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ప్రస్తుతం సెక్టోరియల్ అధికారులు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సంబంధించిన ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణనిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సెక్టోరియల్ అధికారులు ఎన్నికలకు సంబంధించి శిక్షణ పొందిన తర్వాత వారు జిల్లాలోని పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణనివ్వాల్సి ఉంటుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాల్సిందిగా తెలిపారు. జిల్లాలోని సెక్టోరియల్ అధికారులు విధులకు సంబందించిన శిక్షణలో తెలుసుకొన్న అంశాలను పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణనివ్వాల్సి ఉంటుందని... అందువల్ల శిక్షణ సమయంలో ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఎన్నికల కేంద్రానికి సంబంధించి ఓటర్లు ఓటు వేసేందుకు వచ్చి వెళ్ళే దారితో పాటు... అవసరమైన సౌకర్యాలతో ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. దీనిపై సెక్టోరియల్ అధికారులు డ్రాఫ్ట తయారు చేసుకోవాలని... అలాగే ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసకోవాల్సిందిగా పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను తప్పకుండా పాటించాలని గౌతమ్ ఆదేశించారు. ఈ శిక్షణలో ఈవీఎమ్లపై కూడా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి , జిల్లా ఎన్నికల శిక్షణ అధికారులు, జిల్లా బీసీ సంక్షేమాధికారి కేశూరామ్, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో దేవసహాయం, జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే అభివృద్ధి సాధ్యం.

**యూత్ అధ్యక్షులు హరీష్ నాయక్.**



**డోర్నకల్ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** )తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను కాంగ్రెస్, బిజెపి పార్టీలు కాపీలు కొడుతున్నారని ఈ సందర్భంగా డోర్నకల్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు హరీష్ నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి రెడ్యానాయక్ చేసిందే.లక్షకు పైగా శిలాపలకాలు, వేలాదిమంది వెంట నడిచే నాయకులు, ప్రజాప్రతినిధులు వారు సంపాదించుకున్న గొప్ప ఆస్థి.రెడ్యానాయక్ లాంటి ప్రజానాయకున్ని, డోర్నకల్ నియోజకవర్గ సేవకున్ని వేలాది ఓట్ల మెజారిటీతో గెలిపించుకుందాం.యువత తలుచుకుంటే ఎలాఉంటుందో ఈ.ఎన్నికల్లో ప్రతిపక్షాలకు రుచిచూపిద్దాం.పండుగలకు, పబ్బాలకు చుట్టాల్లా వచ్చిపోయే ఆప్ అండ్ డౌన్ వలసపక్షులను మరోసారి ఓటుతో తరిమికొడదాం.! డోర్నకల్ గడ్డ. గులాబీఅడ్డా అని భారీమెజారిటీతో నిరుపిద్దాం.

# బీఎస్పీ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం



**వలిగొండ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** )వలిగొండ మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహాక సమావేశని నిర్వహించడం జరిగింది జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లా మీద నీలి జెండా ఎగరావేస్తాము అని ఎన్నికల్లో బహుజనుల సత్తా చూపిస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా భువనగిరి జిల్లా ఇంచార్జి బండారు రావివర్ధన్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ అనంపట్ల బాలస్వామి జిల్లా సీనియర్ నాయకులు కనుకుంట్ల పాండు భువనగిరి అసెంబ్లీ మహిళా కన్వీనర్ పల్లెర్ల లలిత అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ సోషల్ మీడియా చుక్క సుమన్ పాల్గొన్నారు బీఎస్పీ పార్టీ మండల సీనియర్ నాయకులు బూడిద రాజకుమార్ మండల కార్యదర్శి ఏడవల్లి చందు మండల మహిళ అధ్యక్షురాలు బద్ద గంగ రైతు విభాగం అధ్యక్షులు బద్ద సత్యనారాయణ అరూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పిడి నవీన్ వెల్వర్తి సెక్టర్ అధ్యక్షులు బద్దుల ప్రశాంత్, పల్లెర్ల స్వామి తదితరులు పాలుగోన్నారు ఈ సమావేశం తదనంతరం రెడ్ల రేపాక గ్రామనికి చెందిన వెంకటేష్ గుప్తా గారిని పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది

# ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- విగ్రహ దాతలు దేశగాని యాదమ్మ, సత్యనారాయణ



**చౌటుప్పల్. అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** )శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ఊరేగింపును శ్రీ సాయిరాం దేవాలయం నుండి పెద్దమ్మ తల్లి దేవాలయమునకు పౌరోహితులు పెద్ది సుధాకర్ శర్మ వేదమంత్రాలతో, భాజాభజంతీలతో పురవీధుల గుండా ఊరేగింపుగా అమ్మవారిని దేవాలయమునకు తీసుకువచ్చి వారి చేతుల మీదుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట భక్తుల సమక్షంలో ప్రతిష్టించారు .విగ్రహ దాతలు కీర్తిశేషులు దేశ గాని రాములు, రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె అల్లుడు దేశ గాని యాదమ్మ, సత్యనారాయణ లు అమ్మవారి విగ్రహాన్ని దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ దనేష్ కుమార్ మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం అందించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ దేవాలయానికి అమ్మవారి విగ్రహాన్ని అందించిన దాతలను అభినందించారు. అమ్మవారి దయవల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు గుండ్ల శంకరయ్య, బొబ్బిళ్ళ శ్రీరాములు, అన్న మోని గోవిందరాజు, బొబ్బిళ్ళ కాళేశ్వర్, రాజేందర్, పల్లం రవి, అన్నమోని లింగస్వామి, పల్చం రాములు, కానుగు శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎంపీపీ




**గీసిగొండ మండలం అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** ):గీసుకొండ మండలంలోని ఉకల్ శ్రీ నాగేంద్ర స్వామిని మంగళవారం సంగెం మండల ఎంపీపీ కందగట్ల కళావతి. నరహరి సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు. వారిని ఆశీర్వదించి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ హర్ష ముఖ్య నాయకులు. నాగేంద్ర స్వాములు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు

**జిల్లాలోని ఎన్నికల అధికారులందరూ పూర్తి సమన్వయంతో విధుల నిర్వహణ**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** )మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు ఎన్నికల అధికారులందరూ పూర్తి సమన్వయంతో విధులు నిర్వహించేలా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకొన్నామని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 3వ తేదీన ప్రారంభమమై నవంబరు 10వ న ముగుస్తుందని అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే నవంబరు 13న స్క్రూటినీ నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15 వరకు సమయం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. అనంతరం నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని గౌతమ్ తెలిపారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో 26,91,167 మంది ఓటర్లు ఉండగా 2,397 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ విషయాలపై ఇప్పటికే అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు సైతం నిర్వహించామని ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పదహారు విభాగాలకు ప్రత్యేకంగా 22 మంది నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు. దీంతో పాటు ఐదు నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని అవసరమైన మేర బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు సర్వేలెన్స్ బృందాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఈ సందర్భంగా వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సీ%--% విజల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. జిల్లాలో ఎన్నికల వ్యయమానిటరింగ్ సమావేశాన్ని బ్యాంకర్లతో నిర్వహించినట్లు బ్యాంకర్లకు, బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. జిల్లాలో నగదు లావాదేవీలు, డబ్బు, బంగారం వంటివి రవాణ చేసేటప్పుడు తగిన ఆధారాలు ఉండాలని అలాగే రూ.50 వేల కంటే ఎక్కువ ఉన్నట్లయితే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జతచేయాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు. జిల్లాలో ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సీ%--% విజిల్ 24 గంటలు పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ పార్టీలు "సువిధ యాప్ "ద్వారా సభలు, సమావేశాలు, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలు, లౌడ్ స్పీకర్లు, ఇంటింటి ప్రచారం, డిస్ప్లే బ్యానర్లు, బ్యారీకేడ్లు, పార్టీలకు చెందిన ఫ్లాగ్లకు సంబంధించి అనుమతులు పొందడానికి వీలుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. అలాగే గుర్తింపు పొంది రిజిస్ట్రేషన్ చేసుకొన్న పార్టీల నుంచి శాసనసభ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థులకు సులభమైన పద్ధ తిలో "సువిధ యాప్" ద్వారా అనుమతులు ఇవ్వనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, ఇంటింటి ప్రచారం, డిస్ప్లే బ్యానర్స్, బారికేడ్లు, ఫ్లాగ్స్ అనుమతులకు సులభతరంగా ఒకే చోట 48 గంటల్లో అనుమతులు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ యాప్లో అనుమతి పొందిన 72 గంటల పాటు వ్యాలిడిటీ ఉంటుందని ఎన్నికల ప్రవర్తనా నియమావళికి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారని ఆర్వో కార్యాలయాల వద్ద నియోజకవర్గం నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న అధికారిని నియమించడం జరుగుతుందని, వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎలాంటి శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా అనుమతులు పారదర్శకంగా జారీ చేస్తారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమయంలో అధికారులు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- సిపిఎం సీనియర్ నాయకులు కళ్ళెం సుదర్శన్ రెడ్డి
- వరి మద్దతు ధర 2500 రూపాయలుగా నిర్ణయించాలి
- రైతుల ప్రతి సమస్యను ప్రభుత్వం తీర్చాలి



**వలిగొండ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ** )ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ఇప్పటికే రైతులు వరి చేను కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోశారని, కానీ ప్రభుత్వాధికారులు నేటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అకాల వర్షాలు వస్తే దాన్యం తడిసి ముద్ద అవుతుందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ప్రతి ధాన్యపు గింజను ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలని ఆయన అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన రైతులకు ప్రభుత్వం తార్పాలిన్ కవర్లను అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా రైతులకి పెట్టుబడి విషయంలో ట్రాక్టర్ దున్నడానికి ఖర్చుల నాటు వేసే పని వాళ్లకు ఖర్చులు కాని ,వరి కోత యంత్రానికి అయ్యే ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో వరి ధర తక్కువగా ఉండడంతో రైతులకు చాలా నష్టపోతున్నారని కూడా ఆయన అన్నారు. అందుకోసం ప్రభుత్వం వరి మద్దతు ధర 2500 నిర్ణయించాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. గత సీజన్లో లేటుగా దాన్యం కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల అకాల వర్షాలకు వరి ధాన్యం పూర్తిగా తడిసి రైతులు చాలా నష్టపోయారని అలాంటి పరిస్థితులు రాకుండా త్వరగా కేంద్రాలను ప్రారంభించినట్లయితే రైతులకు తగిన న్యాయం చేకూరుతుందని ఆయన అన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
18 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ



**పాలకుర్తి అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )**పాలకుర్తి మండలంలో భారీగా %దీ=ూ% పార్టీలోకి చేరికలు

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి మండలం లో కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు భారీగా %దీ=ూ% పార్టీలో చేరారు. పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూటికంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మునిగే నరేష్, పూజారి రజినీకాంత్, పులి సదయ్య గౌడ్, పులి ప్రశాంత్, జీడి సంజయ్, చారగొండ్ల రాజు, పూజారి సతీష్ ఈర్ల పర్శరాములు, ఎండీ షామిళ్ ల ఆధ్వర్యంలో సుమారు 150 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులుతెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి %దీ=ూ% పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పాలకుర్తి మండల రైతు కోఆర్డినేటర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్,ముస్కు రాంబాబు,చీలివేరు పెంటయ్య,తిరుమలగిరి మాజీ సర్పంచ్ కూటికంటి రాజు, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు,తిరుమలగిరి గ్రామ పార్టీ ఉప సర్పంచ్ బక్క నాగరాజు,

గ్రామ పార్టీ అధ్యక్షులు కూటి కంటి పర్శరములు,

గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కౌడగాని సుధాకర్, మండల యూత్ నాయకులు మామిండ్ల శోభన్ బాబు, తిరుపతి నాయక్ గజ్జి సంతోష్ కుమార్ మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.


మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ దర్శనమిచ్చి అమ్మవారు.





**డోర్నకల్, అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )** డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా దేవి ఉత్సవాలు భాగంగా నిర్వాహకులు భక్తులు అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి విశేష పూజలు అందిస్తున్నారు. మంగళవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు. అనంతరం శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిక్క రాంబాబు, తల్లాడ వెంకటేశ్వర్లు, వి రంగారావు, కార్లపాటి కృష్ణమూర్తి, కార్లపాటి రాజు, కేతేపల్లి హరినాథ్, చిక్క మురళీకృష్ణ, పాల్వాయి శ్రీనివాసరావు, పాల్వాయి మాధవరావు, కేతేపల్లి కాంతారావు, మహేందర్ జైన్, వార్డ్ కౌన్సిలర్లు సురేందర్ కుమార్ జైన్, పోటు జనార్ధన్,దాతలు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్నం మాణిక్యం ప్రజానాయకుడు సంగారెడ్డి ప్రజలు ఆశీర్వదించండి



**(సంగారెడ్డి అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )**ప్రస్తుత రాజకీయా పరిస్థితులపై సమాలోచన చేస్తున్న బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు. పట్నం మాణిక్యం గారు డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా, బీరయ్య యాదవ్ గారు తెలంగాణ ఉద్యమకారులు మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, గంగా నర్సరీ అధినేత ఐసి మోహన్ గారు, శ్రీధర్ రెడ్డి గారు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, పట్లోళ్ల మనోజ్ రెడ్డి గారు ఎంపీపీ కొండాపూర్, కోడూరు రమేష్ గారు మాజీ ఏఎంసీ చైర్మన్ సదాశివపేట,గోపులారం ప్రేమానందం గారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బిక్షపతి ముదిరాజ్ గారు ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్, ప్రతాప్ రెడ్డి గారు మాజీ ఎంపీటీసీ ఇంద్రకరణ్, ఎల్లన్న గారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పట్లోళ్ల మల్లేశం గారు కొండాపూర్ మండలం రైతుబంధు అధ్యక్షులు, యేసయ్య గారు మాచిరెడ్డిపల్లి సర్పంచ్, ఎన్ మల్లేశం ముదిరాజ్ న్యాయవాది గారు,మల్లేశం యాదవ్ గారు వాటర్షెడ్ చైర్మన్, చింతల సాయన్న గారు ఏఎంసి డైరెక్టర్ సంగారెడ్డి, మహమ్మద్ షఫీ ఉద్దీన్ టిఆర్ఎస్ నాయకులు మరియు పీఎంకే యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటరు గుర్తింపు కార్డు, ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్ నమోదు




**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )**ఈరోజు సరూర్‌నగర్‌లోని మహిళా సాధికారత కేంద్రం కార్యాలయంలో స్త్రీ, శిశు, వికలాంగులు, వయోవృద్ధులు, లింగమార్పిడి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటరు గుర్తింపు కార్డు, ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్ నమోదు కోసం ఒకరోజు శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, 150 మందికి పైగా లింగమార్పిడి వ్యక్తులు పాల్గొన్నారు మరియు 91 రిజిస్ట్రేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. అధిక లింగమార్పిడి వ్యక్తులు రిజిస్ట్రేషన్ కోరుకునే కారణంగా, జిల్లా సంక్షేమ అధికారి బి. పద్మజారమణ, శిబిరాన్ని రేపటికి పొడిగించాలని నిర్ణయించారు మరియు మరుసటి రోజు ఈ సేవలను వినియోగించుకునేలా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను ప్రోత్సహించారు. క్వీర్ బందు పేరెంట్స్ అసోసియేషన్ నుండి . ముకుందమాల, లింగమార్పిడి వ్యక్తుల నమోదుకు నోటరీ అఫిడవిట్‌ల తయారీని స్పాన్సర్ చేసింది. జిల్లా సంక్షేమ శాఖ అధికారి, హాజరైన ట్రాన్స్‌జెండర్ల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుంచి ట్రాన్స్‌జెండర్ల కోసం ఓటరు ఐడీ నమోదుకు వెసులుబాటు కల్పించారు. ఈ కార్యక్రమంలో . బి. పద్మజారమణ, జిల్లా సంక్షేమ అధికారి, వినీతాదేవి, సి డి పి ఓ హయత్‌నగర్, . ముకుందమాల, క్వీర్ బందు పేరెంట్స్ అసోసియేషన్,. విజయ భాస్కర్ జెల్లా, న్యాయ సలహాదారు, . మంజుల, సఖి ఇన్‌చార్జి . శ్రీకాంత్, కిరణ్, ట్రాన్స్‌జెండర్ హెల్ప్ లైన్ రాష్ట్ర కోఆర్డినేటర్ , ఆర్తి మరియు వాసవి ట్రాన్స్‌జెండర్స్ నాయకులు మరియు కార్యకర్తలు తమ సహాయ సహకారాలు అందించారు. కవిత, కేజియా, స్రవంతి, రాజేశ్వరి, ఇతర డీడబ్ల్యూవో సిబ్బంది పాల్గొన్నారు.
జిల్లా సంక్షేమ అధికారి రంగారెడ్డి జిల్లా

# సరైన బిల్లులు తీసుకోకుండా బంగారం మరియు వెండి వస్తువులను తరలిస్తున్న వాటిని స్వాధీన పరుచుకున్న చందానగర్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్

**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )**

**ప్రతివాదుల పేరు:**

1. కళ్యాణ్ జ్యువెలర్స్
2. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ జ్యువెలర్స్
3. లలిత జ్యువెలర్స్
4. రిలయన్స్ రిటైల్ ప్రైవేట్. లిమిటెడ్
5. వివాజ్ జ్యువెలర్స్

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

1. బంగారు ఆభరణాలు–28.9 కేజీలు
2. వెండి ఆభరణాలు–25.7 కేజీలు

**సంక్షిప్త చరిత్ర:–**

సరైన బిల్లులు లేకుండా బంగారం రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు 16.10.2023న సుమారు 2300 గంటల సమయంలో చందానగర్ పోలీసులు ఎస్ ఓ టి మాదాపూర్ బృందంతో కలిసి చందానగర్ మెయిన్ రోడ్డులో మహిళా లోకం ఎదురుగా ఉన్న గంగారాం, చందానగర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా, ఒక వాహనం నం. బి.వి.సి లాజిస్టిక్స్ రవాణా యొక్క టీఎస్ 08 యు జి 8033. బంగారు ఆభరణాలు–28.9 కేజీలు మరియు వెండి ఆభరణాలు–25.7 కేజీలు పైన ఉన్న నగల వ్యాపారులకు చెందిన సీల్డ్ బాక్స్‌లలో ఉంటాయి. రవాణా వాహన సిబ్బందితో తనిఖీ చేయగా వారికి సరైన బిల్లులు లేవు. హైదరాబాద్‌లోని పైన పేర్కొన్న నగల దుకాణాల్లో



రవాణా ఏజెన్సీ సేకరించిన బంగారం %డ% వెండి ఆభరణాలు ముంబై, చెన్నై, బెంగళూరు మరియు కేరళకు రవాణా చేయబడతాయి. స్వాధీనం చేసుకున్న సొత్తు, బిల్లుల వెరిఫికేషన్ కోసం ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్
చందానగర్ పిఎస్
సైబరాబాద్.

# స్పీడ్ పెంచిన దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కనబడుతున్నాయి
- ఇందిరమ్మ ఇల్లు రుణమాఫీ ఉపాధ్యాయుని పథకం ఎటువంటి ఎన్నో పథకాలు
- సోనియా గాంధీ గారితోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది
- టేక్మాల్ మండలంలో నేను చేసిన అభివృద్ధి కనబడుతుంది
- కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయి
- మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ



**(టేక్మాల్ అక్టోబర్ 17,(శుభ తెలంగాణ )** గుమ్మడి మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ బొద్మట్ పల్లి కాదులూరు గ్రామంలో వివిధ పార్టీల నుండి 36 కాంగ్రెస్ పార్టీలు బీఎస్పీ మండల అధ్యక్షులు సిద్దు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు మెదక్ జిల్లా బీఎస్పీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు మాసన్న గారి నాగరాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై సీడబ్ల్యూసీ మెంబర్, మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజ నర్సింహ ప్రచారాన్ని మొదలుపెట్టారు మంగళ వారం టేక్మాల్ మండలంలోని కాదులూరు శేరిపల్లి అచ్చన్నపల్లి ఎలకుర్తి తంప్లూర్ సలోజిపల్లి గ్రామాలలో పర్య టించారు ఈ సందర్భంగా పలు గ్రామాల లో మహిళలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్యారెంటీ పథకాల ప్లకార్డును మహిళలకు చూపిస్తూ, ఒక్కో పథకంపై వివరించారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల రూ.2500, ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇస్తామన్నారు రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ. 500 బోనస్ అందిస్తామన్నారు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, ప్లాట్లను ప్రభుత్వ భూమిని పట్టా సర్టిఫికెట్లను ఇచ్చామని గుర్తు చేశారు ఇళ్లు లేనివారికి స్థలంతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారు కుటుంబంలో అర్హత కలిగిన భార్య భర్తలిద్దరికి చేయూత పథకం కింద ఒక్కొక్కరికి రూ.4 వేల చోప్పున ఇద్దరికి రూ.8 వేల పింఛన్ లను ఇస్తామ న్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా పథకం కింద రూ. 10లక్షలు ఇస్తామన్నారు గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అవ లంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కుటుంబ పాలన గూర్చి ప్రజలకు వివరించారు

బీఆర్ఎస్, బీజేపీ బీఎస్పీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు బీఆర్ఎస్ బీజేపీ బిఎస్పి పార్టీలకు చెందిన నాయకులు, కార్య కర్తలు సుమారు 300 పైగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ ఎన్ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మజార్ ఎన్ఎస్ఈఐ మండల అధ్యక్షులు అడివయ్య సీనియర్ నాయకులు సాగర్ కిశోర్ భూమ్ రెడ్డి సత్యనారాయణ మల్లారెడ్డి సుధాకర్ సార్ రాజు బిక్షపతి అబ్రహం అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి రేగోడు జడ్పిటిసి యాదగిరి మండల పార్టీ అధ్యక్షులు కిషన్ సీనియర్ నాయకులు దిగంబరావ్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com